ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కరకట్టను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాచలం, జూన్ 27: బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలోని గోదావరి వరద ముంపునకు గురయ్యే గ్రామాలు, వరద తాకిడికి గురికాకుండా నూతనంగా రూ.33 కోట్లతో నిర్మిస్తున్న కరకట్ట ప్రదేశాలను ఆయన పరిశీలించి సీఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఆగష్టు నాటికి కరకట్ట నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

రూ.10 నాణేలపై అపోహలు వద్దు

పది నాణేలను అందిస్తున్న అధికారులు

అశ్వారావుపేట, జూన్ 27: రూ.10 నాణాలు చెల్లవంటూ జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ రాజేష్ కోరారు. పట్టణంలోని దుకాణాల యజమానులకు, వినియోగదారులకు గురువారం రూ.10 నాణాలను అందించారు. పాయన మాట్లాడుతూ.. పది రూపాయల నాణాలను ఇచ్చేందుకు-తీసుకునేందుకు సామాన్యులు, దుకాణాదారులు ఆలోచిస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రూ.పది నాణాలను నిస్సందేహంగా చెల్లుబాటు చేసుకోవచ్చున్నారు. బ్యాంక్ సిబ్బంది మురళి, నాగబాబు, శ్రీధర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

శిక్షణకు హాజరైన అంగన్‌వాడీ టీచర్లు

అశ్వారావుపేట, జూన్ 27: నూతన విద్యావిధానంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణను సీడీపీవో రోజారాణి గురువారం ప్రారంభించారు. శిక్షణ పుస్తకాలు పంపిణీ చేశారు. మాస్టర్ ట్రైనర్ జె వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ ట్రైపార్టైట్ సమన్వయ కమిటీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు

రామవరం, జూన్ 27: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సీఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మ అధ్యక్షతన సీఎంపీఎఫ్ ట్రైపార్టైట్ సమన్వయ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమం జరిగాయి. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పెన్షన్, సీఎంపీఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పీవోలు, సంబంధిత సిబ్బందితో చర్చించారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీజీఎం పర్సనల్ శివ కేశవరావు, చిరంజీవి, శ్రావణ్‌కుమార్, మజ్జి మురళి, కార్మిక నాయకులు మల్లికార్జున్‌రావు, రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఉపేందర్‌బాబు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిగా రమణారావు

అశ్వారావుపేట టౌన్, జూన్ 27: అశ్వారావుపేట మేజర్ పంచాయతీ ప్రత్యేకాధికారిగా వైటీటీవీ రమణారావును కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నియమించారు. ఇప్పటి వరకు ప్రత్యేకాధికారిగా ఉన్న డీఎల్‌పీవో రాజీవ్ కుమార్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో రమణారావును నియమించారు. ఈయన ప్రస్తుతం డీఆర్‌డీఏ సహాయ విజిలెన్స్ అధికారిగా ఉన్నారు.

'పామాయిల్' సమస్యలు తీర్చాలని వినతి

అశ్వారావుపేట, జూన్ 27: పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరించాలని, టన్ను గెలలకు ధర రూ.25వేలుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ఆయిల్ ఫెడ్, అశ్వారావుపేట జోన్ ఆయిల్ పామ్ గ్రోయర్స్ సొసైటీ రైతులు గురువారం రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు వినతిపత్రం ఇచ్చారు. సొసైటీ కార్యదర్శి కె.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన కేఎంసీ మేయర్

ఖమ్మం, జూన్ 27: ఖమ్మం నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి రూ.70 లక్షలతో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ)ని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ గురువారం పరిశీలించారు. 49, 46 డివిజన్లను కలుపుతూ నిర్మించిన రోడ్డు పనులను, డ్రైనేజీ పనులను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మామిళ్లగూడెం నుంచి బైపాస్ రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్డు మంజూరు చేయాలని మేయర్‌ను కోరారు. 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కార్పొరేటర్ దీపక్‌చౌదరి, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన



కొత్తగూడెం అర్బన్: మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రక్కన మంత్రులు, ఎమ్మెల్యే

కొత్తగూడెం అర్బన్, జూన్ 27: కొత్తగూడెం పట్టణానికి మంచినీటిని అందించే 2వ పైప్‌లైన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని పోస్టాఫీస్ సెంటర్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రులు మాట్లాడారు. రూ.124 కోట్లతో కిన్నెరసాని మంచినీటి 2వ పైప్‌లైన్, రూ.4 కోట్లతో పోస్టాఫీస్ నుంచి విద్యానగర్ వరకు డ్రైనేజీ నిర్మించనున్నట్లు చెప్పారు. ఐటీ హబ్ ఏర్పాటుపై సింగరేణి అధికారులతో మాట్లాడతామని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పనులను త్వరలోనే పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యానగర్-బైపాస్ రోడ్డు పనులు శుక్రవారమే ప్రారంభమవుతాయని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వివిధ సమస్యలపై వినతిపత్రాన్ని మంత్రులకు చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అందించారు. జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఉద్యమకారులు

మంత్రులను తెలంగాణ తొలి-మలి దశ ఉద్యమకారులు కలిశారు. తొలి దశ ఉద్యమకారుడు కొలిశెట్టి రాందాస్, పోటు కృష్ణమూర్తి విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కాల్పుల్లో అమరులైన రాంచందర్, దస్తగిరి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదే కాల్పుల్లో గాయపడ్డ మదనయ్య, సత్యనారాయణ, కొమరయ్య, ఆజారావు, సాంబయ్యలకు సహాయం చేయాలని కోరారు. మాధ్యూస్, జయరాజు, రాంచందర్, కొమరయ్య, కామేశ్వరరావు, గౌస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి

మణుగూరు టౌన్, జూన్ 27: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి రాములమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. గురువారం జరిగిన దశదిన కర్మకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను పరామర్శించారు.

పద్మశ్రీ కుటుంబానికి పరామర్శ..

పద్మశ్రీ సకిని రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, మండలంలోని కూనవరం పంచాయతీలోని ఆయన నివాసానికి మంత్రి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన కార్మిక నేత నామా వెంకటేశ్వర్లుకు ఇటీవల గాయాలు పాలై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, కూనం నేని సాంబశివరావు, రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, నాయకులు విజయాబాయి, తుళ్లూరి బ్రహ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తహీనత సమస్యపై అవగాహన

చండ్రుగొండ: అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కనకం తనూజ

ఇల్లెందు రూరల్: అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లోహిత

చండ్రుగొండ, జూన్ 27: రక్తహీనత సమస్య, కారణాలు, పరిష్కార మార్గాలపై మండలంలోని అన్నారం తండా, అయ్యన్నపాలెం, గానుగపాడు పాఠశాలల్లోని విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కనకం తనూజ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, పండ్లు, తాజ కూరగాయాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, జూన్ 27: మండల కల్కీ భగవాన్ క్లస్టర్ సీసీ భాగ్యమ్మ పర్యవేక్షణలో గురువారం రక్తహీనతపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ సీసీ మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి శరీరంలోని హిమోగ్లోబిన్‌పై ప్రభావితాన్ని చూపిస్తుందని, దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా ఉంటాడన్నారు. రుద్రంపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జూన్ 27: రక్తహీనత(సికెల్ సెల్ అనీమియా)పై మండలంలోని ముత్తారపు కట్ట పంచాయతీ కొంగలమడుగు గ్రామంలో విద్యార్థులకు కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికెల్ సెల్ ఎనిమియా (కొడవలి కణ రక్తహీనత) అనేది వంశానుగత రక్త రుగ్మత అన్నారు. ఎవరైనా వ్యాధికి గురైతే త్వరగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సంత వేలం పాట

టేకులపల్లి, జూన్ 27: స్థానిక సంతకు శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్లు మండల పంచాయతీ అధికారి గణేష్ గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 10.30 గంటలలోపు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు.

పాల్వంచలో కరపత్రం..

పాల్వంచ, జూన్ 27: పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) ప్రజాపంథా ముద్రించిన కరపత్రాలను జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి స్థానిక కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. అర్హులందరికి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భిక్షం, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు, నీలం భాస్కర్, పగడిపల్లి సంజీవరావు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట ధర్నా

జూలూరుపాడు, జూన్ 27: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట అక్కడి విద్యార్థిని తల్లిదండ్రులు గురువారం ధర్నా చేశారు. తమ బిడ్డను ఉపాధ్యాయురాలు అకారణంగా కొట్టారని ఆరోపించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య నచ్చచెప్పి పంపించారు.

బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగొద్దు

గనిని సందర్శిస్తున్న వెంకటేశ్వరరెడ్డి

ఇల్లెందు రూరల్, జూన్ 27: బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఏరియాలోని జేకే 5 ఉపరితల గనిని జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఓసీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జేకే పీవో బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ఇంజినీర్ చిన్నయ్య, సేఫ్టీ అధికారి శివ ప్రసాద్, బ్లాస్టింగ్ అధికారి నాగరమేష్, సర్వే అధికారులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐ దుమ్ముగూడెం పాఠశాలలో సౌకర్యాల కొరత

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

నిరసన తెలుపుతున్న చిన్నారులు

దుమ్ముగూడెం, జూన్ 27: మండల కేంద్రమైన దుమ్ముగూడెం సీఎస్ఐ ప్రైమరీ స్కూల్‌లో సౌకర్యాల కొరతతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. కొంత మంది దాతల సహకారంతో స్కూల్ భవనం మాత్రం కట్టించారని, ఏడాది నుంచి కరెంట్ లేక చీకటి గదిలో ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్న భోజనం సమయంలో తాగునీరు లేక వీధుల వెంట వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టాయిలెట్స్ లేవని, అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని లేదా దాతలు ముందుకు రావాలని చిన్నారులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

సీఎంపీఎఫ్ పుస్తకాలు అందజేత

బుక్స్ అందిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, జూన్ 27: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపీఎఫ్ పుస్తకాలను జీఎం జాన్ ఆనంద్ గురువారం తన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో అధికారులు మల్లారపు మల్లయ్య, ఆర్‌వి.నర్సింహరాజు, జీవీ మోహన్‌రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల పెంపకానికి స్థలం పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

ఇల్లెందు రూరల్, జూన్ 27: అడవుల పెంపకా(సీఏ ల్యాండ్)నికి ఇల్లెందు ఏరియాలోని జేకే 2 స్థలాన్ని జిల్లా అటవీశాఖాధికారి మంజుల, ఎఫ్‌డీవో హరిప్రసాద్, వీఆర్‌వో ఆయేషా గురువారం సింగరేణి ఏరియా ఎస్‌వోటూ జీఎం మల్లారపు మల్లయ్యతో కలిసి పరిశీలించారు. సర్వేయర్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

అన్నపురెడ్డిపల్లి, జూన్ 27: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జూలై 1న గోర్ బంజారా జాతీయ సమ్మేళనం, లంబాడీ హక్కుల పోరాట సమితి 28వ ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను సమితి సమన్వయ కమిటీ కో- కన్వీనర్ రమేష్ నాయక్ అన్నపురెడ్డిపల్లిలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం పోరాటం చేయడం జరుగుతుందని, గోర్ బంజారా సమ్మేళనానికి బంజారా నాయకులు తరలిరావాలని కోరారు. నాయకులు చెన్నారావు, మోహన్‌నాయక్, భాస్కర్, రామచంద్, నరేంద్ర, కమలాబాయి తదితనేలే పాల్గొన్నారు.

పగలు ఏర్పాటు.. రాత్రికి మాయం..!

రామవరం, జూన్ 27: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్ స్విమ్మింగ్ పూల్‌లో బుధవారం ఉద యం స్టీల్ రెయిలింగ్‌ను సిబ్బంది ఏర్పాటు చేశారు. గురువారం ఉదయానికి దానిని ఎవరో మాయం చేశారు. దీని విలువ సుమారు రూ.10వేలు ఉంటుంది. ఈ చోరీపై సింగరేణి ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది విచారణ చేపడుతున్నారు.

3న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఇల్లెందు రూరల్, జూన్ 27: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జులై 3న ఉంటుందని ఎంపీడీవో ధన్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 29న సాయంత్రం 3 గంటలలోపు మూడు నెలల ప్రగతి నివేదికలను తెలుగులో టైపు చేయించి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి గౌరవ సభ్యులు హాజరు కావాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ, జూన్ 27: టీజీ ట్రాన్స్‌కో, జెన్కో, ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్ సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు, ఆర్టీజన్లు, సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఎంఏ వజీర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

భద్రాద్రి రామయ్య నిత్య కల్యాణం

రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూన్ 27: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో గురువారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలను భక్తిప్రపత్తులతో జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్య సేవలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

భద్రాచలం, జూన్ 27: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దర్శించుకున్నారు. ముందుగా ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని అంబాసత్రం రోడ్డులో కొలువైన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గురువారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

పాపికొండల విహార యాత్ర నిలిపివేత

భద్రాచలం, జూన్ 27: పాపికొండల విహార యాత్రను తుఫాన్ కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని, తదుపరి ఆదేశాలు వచ్చిన తరువాత పాపికొండల విహార యాత్ర ప్రారంభమవుతుందని బోటు యజమానులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జాకారంలో వైద్య శిబిరం

జాకారం పాఠశాలను సందర్శించిన ఏంసీహెచ్ మొబైల్ టీం

ఆళ్లపల్లి, జూన్ 27: మండలంలోని జాకారం గ్రామాన్ని గురువారం ఎంసీహెచ్ మొబైల్ టీం సందర్శించారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణులు, మహిళలు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై, వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమూద్ పాషా, ఎంసీహెచ్ మొబైల్ టీం డాక్టర్ కార్తిక్, సిబ్బంది సరిత తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి: వాల్ పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

టేకులపల్లి/ఇల్లెందు రూరల్, జూన్ 27: ఏఐకెఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ప్రచార వాల్ పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా, రాష్ట్ర నాయకుడు ఉప్పరబోయిన రాంమూర్తి గురువారం టేకులపల్లిలో, ఇల్లెందు మండలం మిట్టపల్లిలో ఆవిష్కరించారు. ఈ నెల 30న మహబూబాబాద్‌లో కౌన్సిల్ సమావేశం ఉంటుందన్నారు. నాయకులు పెనక రామస్వామి, మాలోత్ వసంతరావు, గుగులోత్ చందర్, భూక్యా సుమన్, బానోత్ భద్రు, పూనెం సమ్మన్న, నర్సయ్య, తెల్లం రమేష్, కిన్నెర రామయ్య, సుక్కమ్మ, పూనెం సుజాత, సతీష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి

పాల్వంచ రూరల్, జూన్ 27: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి కోరారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై మండలంలోని పాండురంగాపురంలో మహిళలకు గురువారం అవగాహన కల్పించి, వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. రక్తహీనత సమస్య కారణాలు-లక్షణాలు-నివారణను వివరించారు. ఎంపీవో బోగ్గ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

సరుకులు పంపిణీ చేస్తున్న ఇడుపుల రాజు

జూలూరుపాడు, జూన్ 27: జూలూరుపాడుక చెందిన నిరుపేద రాలు యలపాక అనసూర్యమ్మకు జేపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు గురువారం నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుడు లక్ష్మీనర్సయ్య, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇడుపుల రాజు, బీఎస్‌పీ మండల అధ్యక్షుడు తంబర్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

చింతగుప్ప ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

పర్ణశాల, జూన్ 27: దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాజాపై దుమ్ముగూడెం మండల విద్యాధికారి సమ్మయ్యకు గ్రామస్తుడు తుర్రం రాజు గురువారం ఫిర్యాదు చేశారు. చింతగుప్ప ఎంపీపీఎస్ పాఠశాలలో తన కుమారుడు అభిషేక్ ఒకటో తరగతి చదువుతున్నాడని, తరచూ ఉపాధ్యాయుడు తన పిల్లవాడిని కొడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.